the timbaktu collective
life, we celebrate you

టింబక్టు కలెక్టివ్

# చిన్నారి నేస్తం

సంచిక : 29 పుటలు : 24 మే -జూన్ 2025




అకర్షణీయం | అహ్లాదకరం | ఆసక్తికరం | అమూల్యం | అపురూపం

చిగురు

the timbaktu collective
life, we celebrate you



టింబక్టు కలెక్టివ్
చైల్డ్ లైన్ నెంబరు
9704039108

## పత్రిక కోసం సహాయ సహకారాలు

సహకారం: చిగురు టీం,

ముఖచిత్రం, డిజైనింగ్: అడవి రాముడు

బొమ్మలు : బాలల సంఘాల పిల్లలు,
మిళిత పిల్లలు

సంపాదకీయం :





ప్రియమైన మిత్రులారా!

అందరికీ శుభాకాంక్షలు.

## సంపాదకీయం




అప్పట్లో ఇంటికో చెట్టు
ఇప్పుడు ఇంటికో నెట్టు

అప్పుడు ఊరికో డాక్టర్
ఇప్పుడు ఇంటికో డాక్టర్

అప్పట్లో చేతినిండా డబ్బులు
ఇప్పుడు వంటి నిండా జబ్బులు

అప్పట్లో సాయంత్రం అయితే
పెట్టేవారు దేవుడికి దీపం
ఇప్పుడు సాయంత్రం కాగానే
పెడతారు సీరియల్ కార్తీకదీపం .

కె. దాక్షాయిని
9 వ తరగతి, స్వేచ్ఛ బాలల సంఘం

కృతజ్ఞతలతో...
మీ సంపాదక బృందం.

ప్రైవేట్ సర్క్యులేషన్ కోసం మాత్రమే

the timbaktu collective

life, we celebrate you

# ఇది నా పుస్తకం

నా పేరు:........................................

తరగతి:........................................

బాలల సంఘం:..............................

గ్రామం:........................................

మండలం:....................................



# ఇందులో



కే. అఖిల, 7 వ తరగతి, హనుమపల్లి, స్వేచ్ఛ బాలల సంఘం.

1. గుణింతాలతో కథ : కాకి - కోడి ................05
2. సూక్తులు - పొడుపు కథలు....................06
3. మేము రాసిన కథ: గీత కలలు................07
4. గేయాలు.........................................08
5. బొమ్మకు రంగులు వేద్దాం!.....................09
6. బాలసాహిత్యం...............................10
7. జనరల్ నాలెడ్జ్: ............................11
8. బాలల హక్కులు..... .........................12
9. మౌలిక వసతులు...........................13
10. మామిడి మాజిక్............................14
11. పాట- వాన వాన ............................15




జి. హర్షవర్ధన్, 8 వ తరగతి, చిన్నపరెడ్డిపల్లి, ఆకాశం బాలల సంఘం.



అనన్య, 8 వ తరగతి, కుంటిమద్ది, బాలగంగాధర్ తిలక్ బాలల సంఘం.

12. కథకు బొమ్మ ,...................................16
13. ఊహావిహారం మరియు సైన్సు .............17
14. ఇంగ్లీష్ మరియు తెలుగు కథ................18
15. లాజికల్ రీజనింగ్............................19
16. ఇంగ్లీష్ - వింగ్లీష్..............................20
17. నేను గీసిన చిత్రం............................21
18. నేను గీసిన చిత్రం............................22
19. కలివిచెట్టు (బాటనీ బాబాయి)............23
20. చిన్న కథ ......................................24



కె. శృతి, టింబక్టు, కుందేలు బాలల సంఘం.

కింది గుణింతాలను కలుపుతూ పదాలను రాద్దాం!.

వే – ట ______
వే – రు ______
వే – ప ______
వే – లు ______
వే – టు ______

వే – కువ ______
వే – తనం ______
వే – మన ______
వే – టాడు ______

కింది పదాలను గీతలకు తగిన విధంగా రాద్దాం!

కోతి కోత కోటి

కోకిల కోరిక కోన

కోలాటం కోపు





# కాకి-కోడి

ఒక అడవిలో ఒక కాకి, ఒక కోడి ఉండేది. ఇవి రెండు బాగా కలిసిమెలిసి ఉండేవి.

ఈ జంటను చూసి మిగిలిన పక్షులు చాలా సంతోషపడేవి.

ఒక రోజు వేటగాడు కోడిని గమనించాడు, అది ఒంటరిగా తిరుగుతూ కనిపించింది.

వేటగాడి మనసుకు ఎలాగైనా కోడిని తీసుకుపోయి కూర చేసుకుని తినాలనిపించింది.

వేటగాడు బాగా గమనించి కోడిని బంధించి సంచిలో వేసుకొని ఇంటి వైపు పోసాగాడు.
పోయే దారిలో కాకి వేటగాడి సంచిలో తన కోడిని చూసి చాలా బాధపడింది. వెంటనే తెలివిగా ఆలోచించి వేటగాడు పోయే దారిలో ముందుకుపోయి వేటగాడికి కనిపించేలా కిందపడి చనిపోయిన దానిలాగా నటించింది.

కాకి పడిపోవడం చూసిన వేటగాడు కాకి కోసం తన సంచి కిందకు దించి కాకి వైపు నడిచాడు ఇది గమనించిన కోడి సంచి నుండి పారిపోయింది వెంటనే కాకి ఎగిరిపోయింది.



జి హర్షవర్ధన్, ఎనిమిదో తరగతి
చినపరెడ్డిపల్లి
ఆకాశం బాలల సంఘం

1. కాళ్లు ఉండవు కానీ ప్రయాణిస్తూనే ఉంటుంది
2. ఇంట్లోనే ఉంటుంది కానీ తిరుగుతూనే ఉంటుంది

టి. ధరణి, వి. లిఖిత, నక్షత్ర బాలల సంఘం
పైలబోయిలపల్లి, చెన్నేకొత్తపల్లి మండలం

1. మేఘాలు 2. ఫ్యాన్

---

1.ఎర్రవాడు వస్తే నల్లవాడు పారిపోయాడు
2. ఆ కొండకు ఈ కొండకు ఇనుప సంకెళ్లు

ఆర్. నీరజ, 5వ తరగతి, ఆర్. కొత్తపల్లి

1.సూర్యుడు చంద్రుడు 2. చీమలదండు

---

1. అమ్మ కడుపున పడ్డాను అంతా సుఖాన ఉన్నాను నీచేత దెబ్బలు తిన్నాను నిలువునా ఎండిపోయాను నిప్పుల గుండం తొక్కాను గుప్పెడు బూడిద అయ్యాను నేను ఎవరిని

2. ఈ ప్రపంచంలో వారందరూ నా బిడ్డలే కానీ అమ్మ అని నన్నెవరూ పిలవరు ఏం చేయాలన్న ఏమి పొందాలన్నా ఎటు వెళ్ళాలి అన్నా నా మీదే నేను ఎవరిని?

జె. శ్రావణి, 7వ తరగతి, గాంధీజీ బాలల సంఘం
కోగిర, రొద్దం మండలం.

1 . పిడక 2 . భూమి

---

1. పళ్ళు ఉంటాయి కానీ తినదు ఏమిటది?
2. ఒక గిన్నెలో పాలు అందులో ఒక నల్లటి గోలి ఏమిటది?
3. ఒక పెద్ద చెట్టు అందులో రెండు పువ్వులు మరియు లక్ష ఆకులు ఏమిటది?

వి.హేమంత్ , 7వ తరగతి, పేరూరు,
లాల్ బహదూర్ శాస్త్రి బాలల సంఘం

1. దువ్వెన 2 . కన్ను గుడ్డు 3 . సూర్యుడు చంద్రుడు నక్షత్రాలు

---

1. సముద్రంలో పుట్టి సముద్రంలో పెరిగి ఊరిలో వచ్చి ఉరుముతుంది ఏమిటది?
2. తల ఉన్నా కాళ్లు లేనిది ఏమిటి?
3. విత్తనం లేకుండా మొలిచేది ఏమిటి?

వి. జాహ్నవి, 6వ తరగతి పైలబోయిలపల్లి
కె. దాక్షాయిని, 9వ తరగతి ,
స్వేచ్ఛ బాలల సంఘం, హనుమపల్లి పెనుకొండ మండలం.
పి. చెన్నకేశవులు ఆకాశం బాలల సంఘం, చిన్నపరెడ్డి పల్లి, 5వ తరగతి.

1 . శంఖం 2 .గుండు సూది 3. గడ్డం



ఏ.సోమశేఖర్, 7 వ తరగతి, కొండాపురం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.

1. సూది దారం అవసరం లేకుండానే ఎవరు కుట్టగలరు?
2. బోరింగ్ ఎంత కొట్టిన బిందె నిండ లేదు ఎందుకని?
3. నిఘంటువులో తప్పుగా ఉండే పదం.
4. జనాలు గుడికి ఎందుకు వెళతారు?
5. కాకి కావు కావు మని ఎందుకు అరుస్తుంది?

బి.సాత్విక, 6వ తరగతి, యస్.రక్షిత, 7వ తరగతి ,
బృందావనం బాలల సంఘం , పెనుకొండ మండలం మునిమడుగు

జవాబులు: 1. దోమలు, చీమలు 2. బిందె తిరిగేసి పెట్టారు కాబట్టి
3. తప్పు అనే పదమే 4. గుడి మన దగ్గరకు రాదు కాబట్టి
5. నోరు ఉంది కాబట్టి

## పకపకలు


ఒకడు: ఏమండి రెండు చేతులు కట్ చేశాను మెడ మాత్రమే మిగిలింది అన్నాడు లోపలి నుంచి.
రెండవ వాడు: (బయటనుండి) భయపడి గట్టిగా అరిచాడు తేరుకొని చూడగా అక్కడ ఉన్నది టైలర్. అతడు చొక్కాగురించి మాట్లాడుతుంది.

టీచర్ : రోజు బాదాం తినడం వల్ల ఏం జరుగుతుంది
విద్యార్థి : బాదం డబ్బా ఖాళీ అవుతుంది

టీచర్ : నీది ఏ రాష్ట్రం
విద్యార్థి : ఆంధ్రప్రదేశ్
టీచర్ : అయితే స్పెల్లింగ్ చెప్పు
విద్యార్థి: కాదు కాదు గోవా మేడం

ఈ. అభినయ్, 9వ తరగతి, స్వేచ్ఛ బాలల సంఘం
హనుమపల్లి పెనుకొండ మండలం

# గీత కలలు



ఒక చిన్న గ్రామంలో రాజు అనే బాలుడు, గీత అనే బాలిక ఉండేవారు. వీళ్లిద్దరూ అన్నా-చెల్లెళు.

రాజు పాఠశాలలో ఏడో తరగతిలో, గీత పదో తరగతిలో చదువుతూ ఉండేవారు. ఇద్దరికీ చదువంటే ఎంతగానో ఇష్టం.

గీత ముఖ్యంగా కలెక్టర్ కావాలనే కలతో బాగా చదివేది. ఒక రోజు, గీత పరీక్షలు ముగించుకుని ఇంటికి వచ్చింది. ఇంట్లోకి వెళ్ళగానే పెద్దలు కూర్చొని మాట్లాడుతుంటే చూసింది.

తల్లిదండ్రులు గీతను పక్కకి తీసుకుని, "నీకు మంచి సంబంధం వచ్చింది, త్వరలో పెళ్లి చెయ్యాలి" అని చెప్పారు.

గీత ఆశ్చర్యపోయింది. "అమ్మా, నాన్నా! నాకు ఇంకా చదువుకోవాలని ఉంది. నాకు కలెక్టర్ కావాలని ఉంది. ఇప్పుడే పెళ్లి చెయ్యొద్దండి," అని వినయంగా చెప్పింది.

అయితే వీళ్లు, "నీకు ఇంకా అర్థం కాదు అమ్మా. మంచి కుటుంబం, మంచి సంపాదన, ఇది మంచి అవకాశం" అని తేల్చేశారు.
రాజు కూడా "ఆడపిల్లలు పెద్దల మాట వినాలి గీతా" అన్నాడు.
గీత కంగారు పడింది. కానీ తన కలల గురించి, తన భవిష్యత్తు గురించి బాగా ఆలోచించింది. వెంటనే ఉపాధ్యాయుల దగ్గరకు వెళ్లి, "నాకు చదువుకోవాలని ఉంది. నాకు పెళ్లి చేసుకోవాలని లేదు" అని ధైర్యంగా చెప్పింది.
ఉపాధ్యాయులు గీత మాటలు విని, వెంటనే ఇంటికి వచ్చి తల్లిదండ్రులతో మాట్లాడారు. "చిన్న పిల్లలకు పెళ్లి చేయకూడదు. ఇది చట్టానికి విరుద్ధం," అని చెప్పి పెళ్లిని ఆపారు.

అయితే తల్లిదండ్రులు కోపంతో గీతను ఇంటి నుండి పంపించేశారు. ఆ సమయంలో గీతను ఉపాధ్యాయులు, పోలీసులు కలిసి ఆమెను ఒక విద్యార్థినిల హోం లో ఉంచారు. అక్కడ గీత శ్రద్ధగా చదువుకుంటూ, ఒక పార్ట్ టైం జాబ్ కూడా చేసేది.

కొద్ది రోజుల తరువాత రాజు పెళ్లి చేసుకుని తన తల్లిదండ్రులను ఇంటి నుంచి పంపించేశాడు.
పంట కూడా నష్టపోవడంతో వారు చాలా ఇబ్బంది పడ్డారు. చివరికి, ఏమి చేయాలో తెలియక, గీత దగ్గరకు వెళ్ళారు.

గీత వాళ్లను చూసి ఎంతో సంతోషపడింది. "అమ్మా, నాన్నా! మీరు ఏమయినా నా తల్లిదండ్రులే కదా. మీరు ఎప్పుడూ నా వద్దే ఉండవచ్చు.
నేను మిమ్మల్ని చూసుకుంటాను," అని ఆప్యాయంగా చెప్పింది.
తల్లిదండ్రులు గీత ప్రేమ చూసి మురిసి పోయారు. రోజులు గడుస్తూ ఉండగా, ఒకరోజు వారు మన గీతను, తన కలను కాదని చాలా పెద్ద తప్పు చేసామని భావించారు.

హెచ్. మేఘన, 8వ తరగతి,
తాడంగిపల్లి, రొద్దం మండలం,
కమలా పువ్వు బాలల సంఘం.

కింది గేయాలను అభినయంతోటి బాగాపాడుదాం!.
మనకు నచ్చిన లయతోటి ఎక్కువ సార్లు పాడుదాం!

## గేయం



ఎం స్నేహలత, 5 వ తరగతి, వీరనారి బాలల సంఘం.

## చల్లని గాలి



చల్లని గాలి వీచింది
మట్టి వాసన వచ్చింది
నల్లని మబ్బులు కమ్మాయి
ఉరుములు మెరుపులు మెరిసాయి
వానలు బాగా పడ్డాయి
నెమళ్ళు నాట్యం చేశాయి
వాగులు వంకలు నిండాయి
పిల్లలు పడవలు వదిలారు
కేరింతలతో గంతులు వేశారు
కప్పలు బెక బెక మన్నాయి
చేపలు పైకి ఎగిరాయి
మొక్కలు బాగా పెరిగాయి
పూలు పండ్లు వచ్చాయి
పంటలు బాగా పండాయి
పిల్లలు రైతులు ఆనందించారు



ఎం. నిహస్విని,
4 వ తరగతి

అస్మిత, 7వ తరతి. గంగినేపల్లి, చిలుకా బాలల సంఘం,
బి.ఎం. రాధిక 8వ తరగతి, వెంకటగిరిపాళ్యం, రామచిలుక బాల సంఘం
రామ్ చరణ్ తేజ్, 8వ తరగతి, కొత్త గేరి, రుద్రమ దేవి బాలల సంఘం.
జి. హర్షవర్ధన్, 8వ తరగతి, చిన్నపరెడ్డిపల్లి, ఆకాశం బాలల సంఘం
ఎస్. మహేష్, 7వ తరగతి, రెడ్డిపల్లి.
శ్రీరామ బాలల సంఘం. తిమ్మాపురం పావురం బాలల సంఘం

## చిన్ని పాపలం

చిన్ని చిన్ని పాపలం
బుల్లి బుల్లి బాలలం
అల్లిబిల్లి ఆటలన్నీ
సి ఆర్ సి లో ఆడుతాం
ఆడుతూ పాడుతూ
సంఘంలోకి పరిగెడతాం

క్యాంపుల్లో కలుస్తాం
కలం చేతపడతాం
కళాకారులమవుతాం
కలహాలను చెరిపేస్తాం
కలిసి మెలిసి మెలుగుతాం
ఎంతో ఎత్తుకు ఎదుగుతాం

ఎస్.సాయి ప్రణీత
నాలుగో తరగతి
ప్రకృతి బడి



వి.సుభాషిని, 9 వ తరగతి, రాంపురం,
భరతభూమి బాలల సంఘం.

## కొక్కరోకో

కొక్కొరొకో కొక్కరోకో కోడి కూత కూసింది
రెడీ రెడీ బడికి మేము రెడీ వచ్చింది బండి

టన్ టన్ టన్ మని బడి గంట మోగింది
రన్ రన్ మని పిల్లలు పరుగులు తీశారు

పి పి అని ఐస్క్రీం బండి వచ్చింది
చెంగుచెంగుమని బండి దగ్గరికి వచ్చాము

ఐ సైసని ఐస్ క్రీమ్ కొన్నాము
జూమ్ జూమ్ అని చల్లగా తిన్నాం

రేయ్ రేయ్ అని ఆటలు బాగా ఆడాం
ఆటపాట చదువు నేర్చి హాయిగ ఇంటికి వెళ్ళాం

ధనుష్,7వ తరగతి, పోలేపల్లి సరోజినీ నాయుడు సంఘం
వి.చంద్ర, 8వ తరగతి, దొడగట్ట, తెనాలి రామకృష్ణ బాల సంఘం
జి.బాల మహేంద్ర, 6వ తరగతి, అడదాకులపల్లి నేలతల్లి బాలల సంఘం
అక్షర, 7 వ తరగతి, పెద్దకోడిపల్లి అమ్మఒడి సంఘం భారతి,
పేరూరు రామగిరి మండలం
షర్మిల, 7వ తరగతి, కనుముక్కల సుభాష్ చంద్రబోస్



కింది బొమ్మకు నచ్చిన రంగులు వేద్దాం!
బొమ్మ మొత్తం రంగులతోటి నింపుదాం!





# పదవినోదం



| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 ప | | | ■ | ■ | 2 గొ |
| | ■ | ■ | 3 క | 4 ప | |
| 5 రం | | 6 ల | | | ■ |
| | ■ | 7 పా | | ■ | 8 పీ |
| ■ | యే | | ■ | 10 వే | |
| 11 ర | | | | | ■ |

**ఆధారాలు**

అడ్డం :

1) కోడి కాని కోడి - 3
3) మోసం - 3
5) పిల్లలని కూర్చోబెట్టుకొని గిరగిర తిరిగేది - 5
7) ఆడేది ఆట అయితే పాడేది - 2
9) మీకు సాగింది - 2
10) పశువులు మేసేది - 2
11) చాలా రకాలు - 5

నిలువు:

1) మీరు పూర్తి చేస్తున్నది - 4
2) గొట్టంలో ఒత్తు ఎగిరిపోయింది - 2
3) ఒక యుద్ధ కళ - 3
4) నగరం మరో విధంగా -2
6) గజిబిజిగా పాలకూర - 4
8) సీత కష్టాలు సీతవి దీని కష్టాలు దీనివి - 2
9) మే మే అని అరిచేది - 2
10) మంచి -2

- అలివేలమ్మ , చిగురు కార్యకర్త

**కింది వాక్యాలలో ఒక అక్షరమే అన్ని ఖాళీలలో వస్తుంది ఆ అక్షరం ఏమిటి?**

____ బిధ్య వాళ్ళ ఇంట్లో పెళ్లి ____దడి అప్పుడే మొదలైంది

____దీప్ ____తకి వెళ్లి ఏమి చేస్తున్నావు?

(అ) ప్రాణం పోవడం. మ____ణం

(ఆ ) పాటలో ఉండేది. చ____ణం

(ఇ) గుమ్మానికి కట్టేది. తో____ణం

(ఈ) రక్షణ కోరడం. శ____ణం

- ఉషారాణి, చిగురు కార్యకర్త

**ఎటు చదివినా ఒకేలా వచ్చే గమ్మత్తైన పదాలు తెలుసుకుందాం!**



మహిమ

నటన

కనుక

కునుకు

మిసిమి

విరివి

కలక

కులుకు

నవీన

పులుసు

# గేయం



కోడి పిల్ల కోడి పిల్ల
ముద్దుగుంటది
ముట్టుకుంటే పట్టుకుంటే
మెత్తగుంటది.

గింజలేసి పెంచితే
పెద్దగౌతది
పెద్దదై పెద్దదై
గుడ్డుపెడతాది.

గుడ్డు తింటే బాలలకు
బలం వస్తాది
తల్లి పొట్ట కింద పెడితే
పిల్లవుతాది.



B.బాలమహేందర్
నేలతల్లి బాలల సంఘం

# తెలుసుకుందాం ..

1) తొలి తెలుగు కవి ఎవరు?
2) గులాబీ రంగు చెమటను విడుదల చేసే జంతువు ఏది?
3) శరీరంలోని ఏ భాగం విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది?
4) భారతదేశంలోని ఏ రాష్ట్రాన్ని స్వర్గం అని పిలుస్తారు?
5) ఈ జీవికి గుండె లేదు?
6) ఏ దేశం తన సొంత సూర్యుడిని తయారు చేసుకుంది?
7) మనిషి చెవిలో ఎన్ని ఎముకలు ఉన్నాయి?
8) భారతదేశంలో ఏ రాష్ట్రంలో కన్నడ భాష మాట్లాడ బడుతుంది?
9) మన జాతీయ జెండా ఏది?

షణ్ముఖ, వెంకటంపల్లి, చెన్నేకొత్తపల్లి మండలం,
చందమామ బాలల సంఘం, 5వ తరగతి

1. నన్నయ భట్టు 2.హిప్పో ఫోటో మాస్ 3. బ్రెయిన్ 4. జమ్మూ కాశ్మీర్
5. జల్లి ఫిష్ 6. చైనా (7) 3 8. కర్ణాటక 9. త్రివర్ణ పతాకం



కింది ప్రశ్నల జవాబులు అన్నీ కాయలతో వస్తాయి, వెతికి కనుకోండి. . మన తెలుగు బాషలోని పదాలలోని గమ్మత్తు తెలుసుకుందాం.

1) తప్పు చేస్తే ఇది లేదంటారు?
2) దీపావళికి పేల్చేది?
3) కోపం వస్తే ఎదుటి వారికి ఇచ్చేది?
4) ఎక్కువ మాట్లాడే వారిని ఇలా అంటారు?
5) మన ప్రాణానికి ఆధారమైనది?
6) పిల్లలు ఆడుకునేది?
7) తలకింద ఉండేది?
8) ఎండాకాలం వచ్చేది?
9) బడిపంతులు ఇచ్చేది?
10) చెరువు దగ్గర తిరిగేది!

పి. తేజస్విని బాయి,
5వ తరగతి ,
సరస్వతి బాలల సంఘం

1. తలకాయ 2. టపాకాయ 3.లెంపకాయ
4. వాగుడు కాయ 5.గుండెకాయ
6. గోలి కాయ 7. మెడ కాయ 8. చెమటకాయ
9. మొటికాయ 10. ఎండ్రకాయ



## కింది పద్యాన్ని నేర్చుకుందాం!

చిక్కి యున్న వేళ సింహంబు నైనను
బక్క కుక్క కరచి బాధ చేయు
బలిమి లేని వేళ బంతంబు చెల్లదు
విశ్వదాభిరామ వినురవేమ

భావము: అడవికి మృగరాజు అయిన సింహం చిక్కిపోయి ఉంటే వీధిన పోయే బక్క కుక్క కూడా బాధ పెడుతుంది. అందుకే తగిన బలం లేని చోట పౌరుషము ప్రదర్శించరాదు

1. అత్యధిక అత్యల్ప ఉష్ణోగ్రతల వద్ద జీవించగలిగే జీవి ఏది?
2. మనం పీల్చే గాలిలో ఆక్సిజన్ దేనితో కలిసి శరీరమంతా ప్రయాణిస్తుంది.
3. అత్యధికంగా స్వచ్ఛమైన నీరు ఎక్కడ ఉంటుంది?
4. భూమికి కవల గ్రహం అని దేనికి పేరు?

కె. కావ్య, 6వ తరగతి, సుద్దకుంటపల్లి.
పెద్దమ్మ తల్లి బాలల సంఘం, రామగిరి మండలం



1. బ్యాక్టీరియా 2. హిమోగ్లోబిన్
3. మంచు కొండలు 4. శుక్రుడు

## ఇకఇకలు

కూతురు : నాన్న నేను క్లాస్ ఫస్ట్ వస్తే ఏం చేస్తావ్
తండ్రి : నిజంగా ఆ ఆనందంలో పిచ్చి గంతులు వేస్తానమ్మ
కూతురు: అదే ఆ భయంతోనే నేను ఫెయిల్ అయ్యాను.

టీచర్: అదేంటి పరీక్ష ప్రారంభమై గంట అయినా ఏమి రాయకుండా ఆలోచిస్తున్నావ్
విద్యార్థి : ఒక ప్రశ్నకు ఆన్సర్ తెలుసు గాని ఏం రాయాలో తెలియడం లేదు
టీచర్ : ఏమిటది
విద్యార్థి : ఆరెంజ్ అనేది
(అ) పండు (ఆ) రంగు అని ఇచ్చారు
ఏమి రాయాలో తేల్చుకోలేక పోతున్నాను.




కె.అనుష, 6వ తరగతి
పావురం బాలల సంఘం
తిమ్మాపురం, పెనుకొండ మండలం

# బాలల హక్కులు

పిల్లలకు అవసరమైన మౌలిక వసతులు %-% బుద్ధి, బలంతో ఎదుగుదాం!

మనందరికీ హాయిగా, ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలంటే కొన్ని ముఖ్యమైన వసతులు కావాలి కదా! అవే "మౌలిక వసతులు" అని అంటారు.

మనం ప్రతిరోజూ వినే పదాలు అయినా, వాటి ప్రాముఖ్యత గురించి మనం కలిసి తెలుసుకుందాం!




1. ఆహారం -బలాన్ని ఇస్తుంది!
ఆహారం లేకుండా మీరు ఆడగలరా? చదవగలరా? ఎక్కడికైనా నడవగలరా? కుదరదు కదా!


ఆరోగ్యంగా ఉండేందుకు పుష్కలమైన ఆహారం తినాలి. దానిలో పళ్ళు, కూరగాయలు, ధాన్యాలు ఉండాలి. రోజూ సమయానికి భోజనం చేయాలి.

జంక్ ఫుడ్ ఎక్కువగా తినకూడదు. అదే కదా మంచి ఆరోగ్య రహస్యం! రంగురంగుల పళ్ళు తినడం మజానే కాదు, ఆరోగ్యానికి మేలు కూడా!



2. నీరు - జీవం యొక్క జీవనాడి!
నోటికి తడిని ఇచ్చేది నీరు.
మన శరీరంలో సగం కంటే ఎక్కువ భాగం నీరే. రోజుకు కనీసం 6-8 గ్లాసుల నీరు తాగాలి.

నీరు శరీరంలోని చెడు పదార్థాలను బయటకు పంపుతుంది, మనకు శక్తి నిస్తుంది.




3. నివాసం - ప్రేమతో కూడిన ప్రదేశం!
మనకు రాత్రి హాయిగా నిద్రపోవడానికి, చదువుకోవడానికి, కుటుంబంతో గడిపేందుకు ఇల్లు అవసరం.
ఇల్లు మనకు భద్రతను, ఓదార్పును ఇస్తుంది. ఇంటిలో శుభ్రత, క్రమం పాటించడం కూడా ముఖ్యం.

5. ఆరోగ్య సంరక్షణ :
తలనొప్పి, జలుబు వచ్చినప్పుడు డాక్టర్ దగ్గరకి వెళ్తాం కదా? పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు టీకాలు, సమయానికి వైద్యం, శుభ్రత చాలా అవసరం. రోజూ చేతులు కడుక్కోవడం, పళ్లను బ్రష్ చేయడం ఆరోగ్యానికి మేలే. ఆరోగ్యం పాడైతే ఏం చేయలేము -
కాబట్టి శుభ్రతే శక్తి!



4. విద్య - జ్ఞానానికి తలుపులు!
స్కూల్ అంటే మనకు ఏముంటుంది? ఆట, అల్లరి, క్లాసులు, కొత్త విషయాలు! ఇదంతా విద్య వల్లే.
చదువు మన బుద్ధిని పదును పెడుతుంది. మనం రేపటి రోజు మంచి వ్యక్తులుగా మారేందుకు విద్యే పునాది.

మన బాధ్యత కూడా ఉంది!
ఈ మౌలిక వసతులు అందరికీ అందుబాటులో ఉండాలి.
మనం ఉన్నదాన్ని గౌరవించి, లేని వారికి సాయం చేయడంలో ముందుండాలి.
-నీటిని వృథా చేయకండి
-ఆహారాన్ని వృథా చేయకండి
- చదువు కోసం కృషి చేయండి
- శుభ్రత పాటించండి
అలా చేస్తే మనం భవిష్యత్తు నేతలవుతాము .
ఈ రోజు నుంచే మంచి అలవాట్లను మొదలుపెడదాం!





ప్రతి జీవికి అవసరమైన మిత్రులు!

# మౌలిక వసతులు

మనం, పక్షులు, జంతువులు... భూమి మీద ప్రతి జీవి ఎలా బ్రతికేస్తుంది? ఇవన్నీ మనకి సహాయం చేసే కొన్ని ముఖ్యమైన "మౌలిక వసతుల" వల్లే సాధ్యమవుతుంది!

ఆహారం, నీరు, నివాసం, పునరుత్పత్తి ఇవే "మౌలిక వసతులు" నలుగు ప్రధాన జీవన సూత్రాలు. ఇవి లేకపోతే జీవితం ఉండదు. మనం వాటి గురించి తెలుసుకుందాం పద!

## 1. ఆహారం – బలానికి బాట!

ఆహారం లేకుండా మనం ఒక్క రోజు కూడా బతకలేము కదా? మనం తినేది శరీరానికి శక్తిని ఇస్తుంది. ఇదే సంగతి జంతువులకూ వర్తిస్తుంది.

చెట్లపై పెరిగే పళ్ళు, కూరగాయులు తినే జంతువులను శాఖాహారులు అంటాం.

ఇతర జంతువులను తినే జంతువులు మాంసాహారులు.

రెండింటినీ తినే జంతువులను సర్వభక్షకులు అంటారు. ఉదాహరణకు మనం!

ఆహారం భూమికి ఒక గొప్ప బహుమతి! మనం వృథా చేయకుండా జాగ్రత్తగా వాడాలి.

## 2. నీరు – జీవితం యొక్క జీవనాడి!

నిర్జల జీవం ఎక్కడూ ఉండదు. నీరు లేకుండా మన శరీరంలోని పనులు ఒక్కటీ జరగవు.

నీరు నదులు, చెరువులు, వర్షం, మంచు రూపాల్లో లభిస్తుంది.

నీటిని మితంగా వాడడం, వినియోగం, వృథా చేయకుండా వాడటం మన బాధ్యత. మనం ప్రతి రోజు నీటిని ఆదా చేయడంలో భాగం అవ్వాలి!

## 3. నివాసం – సురక్షితమైన స్థలం

చలిలో గజగజ వణికిపోతే, వానలో తడిచిపోతే మీరు ఇంట్లోకి పరుగులు తీస్తారు కదా? జంతువులు కూడా తమకు రక్షణ ఇవ్వగలిగే స్థలాలు కావాలి.

పక్షులు గూళ్ళు, పాములు బొరియలు, బల్లులు చెట్ల తొర్రలులో ఉండతాయి. కొన్నిసార్లు జంతువులు తమకోసం తాము నివాసాలు నిర్మించుకుంటాయి. ఎంత తెలివిగా ఉంటాయో!

మన తోటలో పక్షులకు నీళ్ల కప్పు పెట్టాలి. మొక్కలు నాటాలి.

## 4. పునరుత్పత్తి – జీవుల పరంపర

జీవులు తమ వంశాన్ని కొనసాగించాలి కదా! అందుకే పునరుత్పత్తి చాలా ముఖ్యమైన అవసరం.

పక్షులు గుడ్లు పెడతాయి, కొన్ని జంతువులు పిల్లలను కంటాయి.

ఇది భూమి మీద జాతుల వైవిధ్యాన్ని పెంచుతుంది –ఎంత అందమైనదో కదా మన ప్రకృతి!

మన పరిసరాల్లో జంతువుల నివాసాలను చెడగొట్టకుండా ఉండాలి – మనకు కూడా భూమి మీద వాటి వల్లే సమతుల్యత ఉంటుంది.

## మన భూమి, మన బాధ్యత!

మౌలిక వసతులు ఇవ్వడం ప్రకృతికి తెలుసు. కానీ వాటిని కాపాడుకోవడం మన బాధ్యత.


పిల్లలూ ప్రకృతిని ప్రేమిస్తే, ప్రకృతి మనకు మరింత అందాలు ఇస్తుంది.

మనసారా చెట్లు నాటి, నీటిని ఆదా చేసి, జీవుల్ని, జీవితాన్ని కాపాడుకుందాం.



ఎన్. ముఖేష్ ,
కల్పవల్లి టీం.

# మామిడి మాజిక్



వేసవిలో మనకి ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసే పండ్ల రారాజు ఎవరో తెలుసా? అదే మన మామిడి పండు!

ఓ రోజు ఒక చిన్న మామిడి పండు చెట్టు పైన వేలాడుతూ.. "ఓహో! నన్ను తీసుకెళ్లి రసం తాగినా, తాండ్ర చేసినా బాగుండేది!" అని అనుకుంది.

అక్కడికి వచ్చిందొక చిన్న పాప – పక్కనే ఉన్న అక్కతో చెప్పింది "అక్కా ! ఆ మామిడి కావాలి!" అంది.

అక్క చెట్టు ఎక్కి ఆ మామిడి పండు కోసి ఇచ్చినది. పండు తింటూ ఉన్న చెలెలితో ,అక్క " ఓ చెల్లి ఈ తీయగా ఉండే పండు గురించి నాకు తెలిసిన కొన్ని సంగతులు చెపుతాను విను."

### భారత దేశపు గర్వం!

మన మామిడికి ఏకంగా నాలుగు వేల సంవత్సరాల చరిత్ర ఉంది. మన జాతీయ ఫలం కూడా ఇదే! మొఘల్ చక్రవర్తి బాబర్ కూడా మామిడిని ఎంతగానో ప్రేమించాడు.

ప్రపంచమంతా ఈ పండుకు ఫ్యాన్స్ ఉన్నారు! మన సంస్కృతిలో మామిడి మనం పండగలు జరుపుకోవాలంటే, మామిడి ఆకులతో తయారు చేసే మామిడి తోరణం తప్పనిసరి. మంచి శుభప్రదంగా ఉంటాయని నమ్ముతారు.
పండగ ఇంటి ముందు ఈ ఆకుల తోరణం కడితే ఆనందం రెట్టింపు!

మన ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యంగా అనంతపురం మరియు శ్రీ సత్యసాయి జిల్లాల్లో మామిడి పంటలకు అనువైన వాతావరణం ఉంటుంది.
అందుకే అక్కడ చాలా తోటల్లో మామిడి పండ్లు పండిస్తారు.

### చెట్టు మహారాజు!

మామిడి చెట్టు సుమారు 90నుండి 120 అడుగుల ఎత్తుకి పెరిగి, ఆకాశాన్ని తాకుతుంది. దాని ఆకులు ముదురు ఆకుపచ్చగా, కిరీటంలా ఉంటాయి. పూలు చిన్నగా ఉండి ముద్దుగా పరిమళిస్తాయి.

### రకాలు రకరకాలే!

భారతదేశంలో 100 పైగా మామిడి రకాలు ఉన్నాయి.
బంగినపల్లి – తియ్యటి మామిడి రాణి
చిలక ముక్కు – పుల్లపుల్లగా, పిల్లల ఫేవరెట్
మల్గోవా – కరకరలాడే కండతో
రసాలు – నీరుగా, రసం పొంగిపొర్లే రకం

### శాస్త్రవేత్తలూ ఆశ్చర్యపోయారు!

తాజా పరిశోధనల ప్రకారం మామిడి పండ్లలో ఉండే "పాలీఫెనోల్స్" క్యాన్సర్ కణాలను నశింపజేస్తాయట. అదీ కాకుండా మధుమేహం, గుండె సంబంధిత సమస్యలకు ఇది రక్షణ కవచం లాంటిది.

### నోరూరించే రుచులు

ఉప్పు చల్లి, కారపొడి పూసి అమ్మే మామిడి ముక్కలు గుర్తున్నాయా? ఒక్క ముక్క తిన్నా చాలు, నోరంతా రసలేచిపోతుంది. ఇంకో దాని పేరు? మామిడి తాండ్ర – ముక్క నిండా తియ్యదనం!

### మామిడితో ఆరోగ్యం !

వైద్యులు లేదా అనుభవం ఉన్న వారి సలహాతో మాత్రమే వాడాలి
మామిడి వాడకం ఒక్క తినడంలో మాత్రమే కాదు. ఇది ఆరోగ్యానికి కూడా బంగారం!
జ్వరం వచ్చిందా? మామిడి వేర్ల పేస్టు రాస్తే తగ్గుతుంది.
చెవి నొప్పి? మామిడి ఆకు రసం సరిపోతుంది
వడదెబ్బ? పచ్చిమామిడి రసం తాగితే చలువచేస్తుంది. వేడి తగ్గిస్తుంది.
చర్మ సమస్యలకైనా, పుండ్లకైనా, పాదాల పగుళ్లకైనా – మామిడి వండర్స్ చేస్తుంది!

### చిన్న సలహా


మితంగా తింటేనే మంచిది. అధికంగా తింటే మాత్రం కీళ్ల నొప్పులు, గొంతునొప్పి వచ్చేవచ్చు. కాబట్టి రుచిగా, ఆరోగ్యంగా తినండి. కానీ జాగ్రత్తగా!

ఈ వేసవిలో మీకు మామిడి తోటి మజా ఎలా ఉంది?
మీకు ఏ మామిడి రకం ఇష్టమో, ఏ రుచిగా మజాగా తిన్నారో ఇతరులతో పంచుకోండి!



K. సన్నప్పయ్య,
ఆర్గానిక్ ఫార్మింగ్ కో ఆర్డినేటర్

# వాన వాన



వాన వాన ఇటు రావా
నాతో కలిసి ఆడు తావా

వాన

ఆకాశంలో పక్షులలగా
ఎగురుతుంటే బాగుంది
ఆకాశంలో ఇంద్ర ధనస్సు
మా మొహంలో ఆనందాలు

వాన

నీవల్ల చెట్లన్ని
పచ్చగా ఉంటాయి
రైతు మొహంలో చిరునవ్వు
నీవల్ల పూస్తుంది

వాన

వాన వస్తే మాకెంతో
సంతోషం వేస్తుంది
వాన వస్తే ప్రాంతమంతా
చల్ల చల్లదనం వస్తుంది

వాన

వాన వస్తే జనమంతా
ఆనందంగా ఉంటారు

వాన



బి.కార్తీకలక్ష్మి


kindi katha chadivi, kathaku anugunangaa



కింది కథ చదివి, కథకు అనుగునంగా
మీకు నచ్చిన విధంగా బొమ్మ గీద్దాం!

కథకు బొమ్మలు గీయండి.

కింది బొమ్మకు తగిన రంగులు వేయండి.



# మూడు పండ్లు

ఒక చిన్న గ్రామంలో మూడూ పండ్లు ఉండేవి. మామిడి పండు, ఆపిల్ పండు, అరటిపండు. ఇవన్నీ మంచి స్నేహితులు.

రోజు కలసి ఆటలాడటం, చెట్లకింద కూర్చుని కబుర్లు చెప్పుకోవడం వీటి అలవాటు.

ఒకరోజు మామిడిపండు ఓ పెద్ద మామిడి చెట్టు కింద కూర్చుని మొహం బధ్దకంగా పెట్టుకుని ఏడుస్తోంది.
అంతలో ఆపిల్ పండు అక్కడికి వచ్చి అడిగింది.

“మిత్రమా! నువ్వేం ఏడుస్తున్నావ్?”
మామిడిపండు  ఇలా అంది: “ఊర్లో ఉన్న ప్రతి ఒక్కరూ నన్ను పిసికి, పిప్పి తినేస్తారు! ఎంత కష్టం!”

ఆపిల్ పండు ఓ చిన్న ఊపిరి వేసి అంది: “అంతేగా! నన్ను అయితే కోసి కోసి తింటారు, నన్నెవరూ సింపుల్‌గా తినరు!”

ఇలా ఇద్దరూ కలిసి మళ్లీ ఏడవడం మొదలుపెట్టారు.

ఇంతలో చిలిపిగా అరటిపండు అక్కడికి వచ్చి చూసి అడిగింది: “అయ్యయ్యో! మీ ఇద్దరూ ఎందుకు ఇలా ఏడుస్తున్నారు?”

అవి రెండూ కలిసి చెప్పాయి:
మామిడిపండు: “నన్ను పిసికి తింటారు!”
ఆపిల్ పండు: “నన్ను కోసి తింటారు!”

అరటిపండు నవ్వుతూ ఓచోట కూర్చొని ఇలా అంది: “అయ్యో బంగారులూ! నేను చెప్పేది కాస్త వినండి. నన్నైతే తొక్క తీసి, మళ్ళీ చేతితో పట్టుకొని తింటారు. అయినా నేను బాధపడట్లేదు!”

“మనం అందరమూ ఒకే పని చేస్తున్నాం. రుచితో అందరిని సంతోషపెడుతున్నాం! ఇది గర్వపడే విషయం కదా!”


ఇలా అరటిపండు మిత్రులను ఓదార్చింది. అవన్నీ నవ్వుకుంటూ మళ్లీ స్నేహంగా కబుర్లు చెప్పుకుంటూ ఆటలాడుకుంటూ చెట్ల నీడలో ముచ్చటగా గడిపాయి!

మీకు నచ్చిన విధంగా కథకు అనుగుణంగా బొమ్మను గీయండి.



ఆర్. రేవతి ఏడవ తరగతి
వి. గగన్ మూడో తరగతి
తాబేలు బాలల సంఘం, శేషాపురం

# ప్రయోగం




హాయ్ హాయ్!
నేను మీ స్నేహితురాలు కార్తీక. నేను 7వ తరగతిలో చదువుతున్నాను. మనం ఒక సరదా సైన్స్ ప్రయోగం చేద్దాం. మీరు చూసి ఆశ్చర్యపోతారు!

**మన ప్రయోగం:** నీటితో నింపిన ఒక గ్లాస్‌ను తలకిందులుగా చేస్తే నీరు మరియు అట్ట కింద పడకుండా ఎలా ఆగుతుంది చూద్దాం!

**కావలసిన వస్తువులు:** ఒక గ్లాస్ , నీరు, అట్ట ముక్క
ఒక దళసరి అట్ట ముక్క (కనీసం గ్లాస్ కప్పేంత పరిమాణం ఉన్నది)

**ప్రయోగం ఎలా చేయాలి:**
ముందుగా గ్లాస్‌ను తల వరకు నీటితో నింపండి. ఇప్పుడు గ్లాస్ పై అట్ట ముక్కను బాగా కప్పండి. చేతితో అట్టను బాగా పట్టుకుని గ్లాస్‌ను జాగ్రత్తగా తలకిందుల తిప్పండి.

ఇప్పుడు మెల్లగా మీ చేతిని అట్ట ముక్కపై నుండి తీసేయండి. మీరు చేతిని తీసినా, నీరు అట్ట కింద పడకుండా గ్లాస్ లోనే ఉండిపోతుంది! ఇది ఆశ్చర్యంగా ఉందా?



**ఏం జరుగుతుంది?**
గ్లాస్ లోపల గాలి తక్కువగా ఉంటుంది. కానీ బయట గాలి ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఆ ఒత్తిడే అట్టను గట్టిగా గ్లాస్‌కు అంటుకొని ఉండేలా చేస్తుంది. అందుకే నీరు కింద పడకుండా ఆగుతుంది!
ఇది గాలి ఒత్తిడి (పీడనం) సత్తా!



– బి.కార్తిక,
7వ తరగతి

**బొమ్మల ఆధారంగా ఊహించి కథ రాయండి.**



......................................................................

......................................................................

......................................................................

......................................................................

......................................................................

......................................................................

......................................................................

......................................................................

......................................................................

......................................................................

......................................................................

......................................................................

......................................................................



# సాహసం
# Adventure

In a river, a fish named Coco lived with her friends.
ఒక నదిలో కోకో అనే చేప తన స్నేహితులతో కలిసి జీవించేది.

She liked to play in the water.
ఆమెకు నీటిలో ఆడుకోవడం చాలా ఇష్టమైంది.

She nibbled on the pebbles and tasted the mud.
చిన్న రాళ్లను కొరికేది, మట్టిని రుచి చూసేది.

She was looking for adven-tures and interesting tastes.
కోకోకి కొత్త అనుభవాలు, కొత్త రుచులు తెలుసుకోవాలనే కోరిక ఉండేది.

One day Coco was swimm-ing and saw a small hole under the rock.
ఒక రోజు ఈదుతుండగా, ఒక బండ కింద చిన్న గవ్వ కనిపించింది.

She looked at it and swam through it. It was dark and Coco was afraid.
కోకో ఆశ్చర్యంగా చూసింది. “ఇదే మిటో చూద్దాం!” అనుకుంది. వెంటనే ఆ గవ్వలోకి ఈదింది. లోపల చీకటి ఉంది. కోకోకు కాస్త భయమేసింది.

But Coco went on swimm-ing till she found a way.
అయినా, ఆమె ఆగలేదు. ధైర్యంగా ఈదుతూ పోయింది. చివరికి ఒక వెలుతురు కనిపించింది.

Then she swam into a waterfall.
కోకో ఈదితే, పెద్ద జలపాతంలోకి వచ్చింది!

Coco was very excited because she had never seen a waterfall before.
ఆమె ఆశ్చర్యపోయింది –ఎందుకంటే ఇదివరకు జలపాతం ఆమె ఎప్పుడూ చూడలేదు.

Coco jumped into the waterfall with happiness.
ఆనందంతో జలపాతంలోకి దూకింది.

She was in a wonderland full of colorful flowers and other fish.
అక్కడ ఒక అద్భుత ప్రపంచం కనిపించింది రంగుల పూలతో, కొత్త చేపలతో నిండి ఉంది.

Coco had new friends and new experiences.
కోకోకి కొత్త స్నేహితులు దొరికారు. కొత్త అనుభవాలు కూడా వచ్చాయి.



మయన్
Mayan
Bengaluru





# లాజికల్ రీజనింగ్

కింది సమస్యలకు ఒకదానితో ఒకదానికి లాజికల్ సంబంధం ఉంటుంది. దాని ఆధారంగా తెలివితేటలు వాడి సమాధానాలు రాయడం.

1. ( 3 కిలోగ్రాములు+____ గ్రా = 3250 గ్రాములు?)
   (అ) 205 (ఆ) 250
   (ఇ ) 325 (ఈ)502

2. బ్రెయిలీ లిపి ఉపయోగించేది ________ వ్యక్తులు?
   (అ ) కుంటి (ఆ ) చెవిటి
   (ఇ ) మూగ (ఈ ) అంధులు.

3. అమెజాన్ అనేది ఒక ________
   (అ ) పర్వతం (ఆ) ఎడారి
   (ఇ ) అడవి (ఈ) సముద్రం

4) కింది వాటిలో ఏకవచన పదాన్ని గుర్తించండి
   (అ ) పంట (ఆ) వంటలు
   (ఇ ) జంటలు (ఈ ) గంటలు

5. వేరుగా ఉన్న దాన్ని గుర్తించండి
   (అ ) గులాబి (ఆ ) టమాట
   (ఇ ) చామంతి (ఈ ) రోజా

6.పుస్తకం: చదవడం=ఫలం?
   (అ ) త్రాగుతాం (ఆ ) చూస్తాం
   (ఇ ) తింటాం (ఈ ) ఏది కాదు



7. ఒక గదిలో నాలుగు మూలలు ఉన్నాయి ప్రతి మూలలోనూ ఒక పిల్లి ఉంది ప్రతి పిల్లికి రెండు కళ్ళలు ఉన్నాయి గదిలో ఉన్న మొత్తం కళ్ళు ఎన్ని ?
   (అ) 12 (ఆ) 14 (ఇ) 15 (ఈ)16

8.ఒక డాక్టర్ నాలుగు రోజుల్లో నలుగురు రోగులకు చికిత్స చేస్తాడు అయితే ఎనిమిది రోజుల్లో 8 మంది డాక్టర్లు ఎంతమంది రోగులకు చికిత్స చేస్తారు ?
   (అ )64 (ఆ) 66 (ఇ) 68 (ఈ) 70

9.రాము తన స్నేహితుడిని చూపిస్తూ ఇతను నా తండ్రి యొక్క కుమారి యొక్క కొడుకు అన్నాడు రాముతో ఆ వ్యక్తి సంబంధం ఏమిటి?
   (అ) కొడుకు (ఆ) మేనల్లుడు
   (ఇ) అన్న (ఈ) తమ్ముడు

10. సీత వారు నా తండ్రి యొక్క భార్య యొక్క కుమారుడు అని అంటుంది ఆ వ్యక్తి సీతకి ఏమవుతాడు?
   (అ) భార్య (ఆ) భర్త
   (ఇ) సోదరి (ఈ) సోదరుడు

11. ఈ వరుస 2,4,8,16, ? తరువాత వచ్చే నెంబర్ ని కనుక్కోండి
   (అ) 28 (ఆ) 30 (ఇ) 32 (ఈ)34

12. వృత్తం గుండ్రంగా ఉంటుంది చతురస్రం ఎలా ఉంటుంది?
   (అ) అన్ని భుజాలు సమానం
   (ఆ) మూడు భుజాలు సమానం
   (ఇ) రెండు భుజాలు సమానం (ఈ) ఏది కాదు



## ఇంగ్లీష్ - వింగ్లీష్

**"What"** అంటే ఏమిటి (ఏంటి) అనే అర్థం
We use **"What"** when we want to ask questions about **things, animals, names, or choices**.

### Examples :

What is your name? నీ పేరు ఏమిటి?

What is this? ఇది ఏమిటి?

What do you like to eat?
నీకు ఏమి తినడం ఇష్టం?

What is your favourite colour?
నీకు ఇష్టమైన రంగు ఏమిటి?

What is that animal?
ఆ జంతువు ఏమిటి?

What do you like? నీకు ఏమి ఇష్టం?

What is in your bag? నీ సంచిలో ఏముంది?

What is your favourite game?
నీకు ఇష్టమైన ఆట ఏది?

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

## కింది వాక్యాలను వీలైనన్ని ఎక్కువ సార్లు పైకి చదవండి

Exercise :

what – is – this / that / it / good / right / wrong – ?

మీరు ఇలాంటి వాక్యాలు రాయడానికి ప్రయత్నం చేసి చూడండి.

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________



టి. ప్రసన్న, 8వ తరగతి, పోలేపల్లి,
సరోజిని నాయుడు బాలల సంఘం.



బి.పృథ్వి, 6వ తరగతి, రెడ్డివారిపల్లి,
ప్రగతి బాలల సంఘం.



టి.రాజ, గుంటూరు,
పులి బాలల సంఘం.



కె.కృష్ణ చైతన్య,8వ తరగతి,
రొద్దం, జనని బాలల సంఘం.



మానస, 5వ తరగతి, పెనుకొండ,
నక్షత్ర బాలల సంఘం.



హెచ్. యోగేష్, 8వ తరగతి,
తిమ్మాపురం, పావురం బాలల సంఘం.



హెచ్. గణేష్, 6వ తరగతి, తిమ్మాపురం,
పావురం బాలల సంఘం.



ఎస్. హితేంద్ర, 8 వ తరగతి, పి కొత్తపల్లి,
కొత్తపల్లి బాలల సంఘం.



కె. వర్షిత, 6 వ తరగతి,
కలిపి, చిలుక బాలల సంఘం.




కె. శిరీష, 8వ తరగతి, బండపల్లి,
ప్రగతి బాలల సంఘం.



ప్రసన్న,7 వ తరగతి,
పి.కొత్తపల్లి, వీరనారి బాలల సంఘం.



కె.అమూల్య, ఎస్. హానియా, పెనుకొండ,
నక్షత్ర బాలల సంఘం.




జి. హర్షవర్ధన్, 8వ తరగతి,
చిన్నపరెడ్డిపల్లి, ఆకాశం బాలల సంఘం.



వి.చంద్రశేఖర్, 8 వ తరగతి, రొద్దం,



జి. హరినాథ్, 7 వ తరగతి, బసంపల్లి,




బి.లోహిత్ కృష్ణ, 8 వ తరగతి, బసంపల్లి,
హనుమాన్ బాలల సంఘం.




బి. భారతి, 9 వ తరగతి, కుంటిమద్ది.




బి. కాశి వరప్రసాద్,7 వ తరగతి, పోలేపల్లి,
సరోజిని నాయుడు బాలల సంఘం. టి. ధనుష్, 7వ తరగతి,



ఎన్. వేద వాస్, 8 వ తరగతి, రొద్దం,
పెద్దమ్మ తల్లి బాలల సంఘం.



బి. సంజన బాయి,
5 వ తరగతి, జి.పి. తాండ,
పాలకుంట బాలల సంఘం.



జి.కల్పన,.9వ తరగతి, చిన్నప్పరెడ్డిపల్లి,
ఆకాశం బాలల సంఘం.



పద్మశ్రీ, 5 వ తరగతి, పేరూరు, గులాబి బాలల సంఘం.



ఎస్.లిఖిత,7 వ తరగతి, ముష్టికోవెల.





# కలివి / కలి చెట్టు

హలో! చిన్నారి నేస్తం పాఠకులారా!

నేను కలివి చెట్టును, అపోసైనేసి కుటుంబానికి చెందిన స్థానిక జాతికి చెందుతాను.

నన్ను ఆంగ్లములో Bengal currant, Christs thorn, corinda tree, karanda అని, శాస్త్రీయంగా కరిస్సా స్పైనేరమ్ అంటారు.

నేను ముళ్ళతో పొద లేదా చిన్న చెట్టుగా, దాదాపు 3 నుంచి 6 మీటర్లు ఎత్తు వరకు పెరుగుతాను. కొన్ని సందర్భాల్లో లయాన్స్‌గా కూడా ఉంటాను.

నా యొక్క పత్రాలు కాండంకు ఇరువైపులా ఉంటాయి. పుష్పాలు గులాబీ-తెలుపు వర్ణంలో సువాసన భరితంగా ఉంటాయి. బెరడు బూడిద రంగులో నునుపుగా ఉంటుంది.





ప్రతి సంవత్సరం జూన్ – ఆగష్ట్ మాసాల మధ్య ఫలాలను అందిస్తాను.

నా యొక్క ఫలాలు గుండ్రంగా ఉంటాయి. ఇవి మొదట ఆకుపచ్చ రంగులో తర్వాత పరిపక్వత దశలో ముదురు ఎరుపు లేదా నలుపు రంగులో కనిపిస్తాయి.

తినటానికి వగురు లేదా తీపితో మృదు మధురంగా ఉంటాయి.

నా యొక్క శారీరక భాగాలు అయిన కాండంను ఆవరించి యున్న బెరడు, పత్రాలు, పుష్పాలు మరియు ఫలాల నుంచి పాలు వంటి జిగురు పదార్థం స్రవించబడును.



నేను ఐరన్, కాల్షియం మరియు ఫాస్ఫరస్ వంటి ఖనిజాలను కల్గియుంటాను. వీటితో పాటుగా విటమిన్-C మరియు-A లను కల్గియుంటాను.

నన్ను లైంగిక సంక్రమణ, శ్వాసకోశ మరియు జీర్ణాశయాంతర ఇన్ఫెక్షన్ల చికిత్సకు, జ్వరం, అతిసారం, కడుపు నొప్పి మరియు పూతల వంటి పరిస్థితులకు ఉపయోగిస్తారు.


అలాగే సాంప్రదాయకంగా తలనొప్పి, ఛాతి సమస్యలు, దగ్గు, పంటి నొప్పి మరియు పేగు పురుగుల ముట్టడికి ఉపయోగిస్తారు.



నేను కోగిర, కంభాలపల్లి, శ్యాపురం, ముష్టికోవెల, గువ్వలగొందిపల్లి, అక్కంపల్లి, పోలేపల్లి మరియు రామగిరి ప్రాంతాలలో ఉన్న కల్పవల్లి కమ్యూనిటీ సంరక్షణ ప్రాంతంలో సహజ సిద్ధంగా పెరుగుచున్నాను. నాలాగే మన పరిసర ప్రాంతాలలో చాలా రకాల స్థానిక జాతుల మొక్కలు పోషకాలు మరియు ఔషధాలు కల్గి ఉన్నాయి. వాటిని గుర్తించి, సంరక్షిస్తారని ఆశిస్తున్నాను.



రచన: పాండవ గంగాధర్,
రీసర్చ్ అసోసియేట్,
కల్పవల్లి ప్రోగ్రాం,
టింబక్టు కలెక్టివ్, చెన్నేకొత్తపల్లి.



## రంగు గీతలు

ఒక ఊరిలో గీత, రాము ఐదో తరగతి చదివేవారు. వీరు కలసి మెలసి ఆడేవారు, పాడేవారు. రోజూ వీరు ఇరువురు మామిడి మాను కింద చేరే వారు.

చాలా ఆనందంగా దానితో మాటలు చెబుతూ , దాని మీద పక్షులతో, పులపై గల సీతాకోక చిలుకలతో ఆనందంగా ఆడేవారు.

ఒకరోజు మాను కింద చేరి, వారికి కనిపించే వాటిని చూసి గీయాలని, రంగులు వేయాలని పోటీపడినారు.

ఈ పోటీలో గీత, రాము ఒకరిని మించి ఒకరు వారికి కనిపించిన వాటిని గీయడం వాటికి రంగులు వేయడం చేశారు.

వారు ఆ రోజు ఆనందంగా వారి ఊరిలో గల బాలలకు చూపించారు. మన ఊహలను పెంచుకోవడం చాలా బాగుంటుంది". ఈ వేసవిలో ఎండలో తిరగకుండా గీత, రాములా మాను కింద నీడలో మనకు సంతోషం అనిపించే, కలిగించే పనులు చేయడం మంచిది.



యు .రాధిక ఏడవ తరగతి
శేషాపురం తాబేలు బాలల సంఘం

**పిల్లల కోసం పిల్లల ద్వారా రూపొందించిన పత్రిక!**

చిరునామా : టింబక్టు కలెక్టివ్, మోడల్ స్కూలు దగ్గర, చెన్నేకొత్త పల్లి(గ్రా)(పో)(మం), శ్రీ సత్యసాయి(జిల్లా), ఆంధ్రప్రదేశ్- 515 101

టింబక్టు కలెక్టివ్
చైల్డ్ లైన్ నెంబరు
9704039108

the timbaktu collective
life, we celebrate you